పోలింగ్ కేంద్రాల్లో వసతులపై నివేదిక ఇవ్వండి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 2: పోలింగ్ కేంద్రాల్లో వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జీ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన వసతులను నివేదికలో పొందుపర్చాలన్నారు. ప్రస్తుత వసతులను నమోదు చేసి అందజేయాలన్నారు. అలాగే ప్రజలు శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ... అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా నివేదికలు ఇవ్వాలన్నారు. అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డీఆర్డీవో పీడీ సన్యాసయ్య, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్, పక్కన ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

రైళ్ల హాల్టింగ్ పునరుద్ధరణ

డోర్నకల్, ఫిబ్రవరి 2 : లింగంపల్లి – కాకినాడ(గౌతమి ఎక్స్‌ప్రెస్), మచిలీపట్నం – బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో ఈ నెల 3 నుంచి ఆరు నెలలు, సికింద్రాబాద్–మణుగూరు ఎక్స్‌ప్రెస్ గార్ల రైల్వే స్టేషన్‌లో 18 నుంచి ఆరు నెలల పాటు హాల్టింగ్‌ను పునరుద్ధరించినట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్‌సీసీ మాజీ మెంబర్ మైనుపాషా రైల్వే ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రథమ స్థానంలో నిలుపాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 2 : విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి పదిలో పాఠశాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని మాజీ సర్పంచ్ నల్లాని నవీన్‌రావు కోరారు. మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాదిలాంటిదన్నారు. ప్రవీణ్ రావు, హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

నెల్లికుదురు, జనవరి 2 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన విద్యార్థినికి ఆలేరు గ్రామానికి చెందిన విద్యార్థి మెసేజ్‌లు పెడుతూ ఇబ్బందిపెడుతున్నాడు. దీంతో మనస్తాపం చెందిన విద్యార్థిని గతనెల 28న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. అసభ్యకర మెసేజ్‌లు పంపిన విద్యార్థిపై శుక్రవారం పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పంతులుతండాలో మేకల చోరీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని బీరిశెట్టిగూడెం శివారు పంతులుతండాకు చెందిన ధరావత్ మాజీకి చెందిన రెండు మేకలు, గొర్రెపోతును గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై రమేశ్‌బాబు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఘనంగా స్వయం పాలన

కురవి/ కేసముద్రం, ఫిబ్రవరి 2: కురవి మండలం గుండ్రాతిమడుగు(విలేజ్) ఉన్నత పాఠశాల, కేసముద్రం మండలం పెనుగొండ హైస్కూల్‌లో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **KONDAM SUKANYA** (New Name), previously called **BUCHAMMA CHANDUPATLA** (Old Name), R/o. H.No. 31-1-253/6, Bhadrakali Nagar, Road No.2, Bheemaram Village, Hasanparthy Mandal, Hanumakonda Dist., T.S., India. solemnly declare

లోన్స్
★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఓటు వజ్రాయుధం..

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 2 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నల్గొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు ఓటు నమోదు చేసుకొనేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, రామోజీనాయక్, ఉమాదేవి, ప్రవీణ్‌కుమార్, వెంకన్న, కోట్యానాయక్ పాల్గొన్నారు.

ఓటు నమోదును వేగవంతం చేయండి

కురవి, జనవరి 2 : ఉమ్మడి కురవి మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పట్టభద్రుల ఓటు నమోదును వేగవంతం చేయాలని మండల అధ్యక్షుడు తోట లాలయ్య కోరారు. ఈ నెల 6 చివరి తేదీ అని, నాయకులు ప్రతి ఓటరును కలిసి ఓటు నమోదు చేసుకొనేలా ప్రోత్సహించాలన్నారు.

జీపీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 2: మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో పంపు ఆపరేటర్‌గా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జీపీ కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 2 : జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావు శుక్రవారం అక్రిడిటేషన్ కమిటీ, కలెక్టర్‌ను కోరారు. మూడో విడుతలో భాగంగా జిల్లాలో సుమారు 100 మంది వర్కింగ్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొన్నారని, దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారికి కార్డులను అందజేయాలన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ

కేసముద్రం, ఫిబ్రవరి 2: నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా లింగాల నేతాజీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎలమందల కృష్ణప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మడిపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా లింగాల రమేశ్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయీ బ్రాహ్మణులు జంపాల రమేశ్, కుమ్మరికుంట్ల మానేందర్, జంపాల యాకయ్య, లక్ష్మీనారాయణ, సింగారపు సురేందర్, లింగాల నర్సయ్య, సుదర్శన్, సుధాకర్, రాజు, నగేశ్, రఘు, రవి, భాస్కర్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

కొత్తగూడ, ఫిబ్రవరి 2: ఎస్సీ ఆదేశాల మేరకు ఆర్ఐ (అడ్మిన్) నేతృత్వంలో పోలీసులు కొత్తగూడ, గంగారం పరిధిలో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సంఘవిద్రోహ శక్తులకు తావులేకుండా బాంబ్ స్క్వాడ్ బృందం, రోడ్ ఓపెనింగ్ పార్టీతో కల్వర్టులు, బ్రిడ్జిలను తనిఖీ చేశారు.

తొర్రూరు: సర్పంచులను సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న ప్రజాప్రతినిధులు

డోర్నకల్: హూన్య తండా సర్పంచ్ దేవి శంకర్‌ను సన్మానిస్తున్న ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ పాలనలో ప్రగతిపథంలో పల్లెలు

- తండాలను జీపీలను చేసిన ఘనత బీఆర్ఎస్‌దే
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లకు సన్మానం

మరిపెడ: పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లతో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, ఫిబ్రవరి 2 : కేసీఆర్ పాలనలో సర్పంచ్‌లుగా పని చేసి సుస్థిరమైన ప్రగతితో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కేంద్రంలో పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లను ఎంపీపీ అరుణారాంబాబుతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్యా మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో 3200లకు పైగా గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడి, గిరిజనుల స్వయంపాలనలో ప్రగతి సాధించినట్లు తెలిపారు. తెలంగాణ పల్లెలు జాతీయస్థాయిలో గుర్తింపు పొంది దేశానికి దిక్సూచిగా నిలిచాయని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఆవిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. హరితహారం, పల్లె ప్రగతి, ట్రాక్టర్లతో నిత్యం పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు, వైకుంఠధామాల నిర్వహణ తదితర పనులతో పల్లెలు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయన్నారు. ఐదేళ్లకాలం పని చేసిన సర్పంచ్‌లు ప్రజల హృదయాల్లో సుస్థిరంగా నిలిచిపోనున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే అందజేయాలన్నారు. గ్రామ ప్రగతే లక్ష్యంగా పనిచేసిన సర్పంచ్‌లపై రాజకీయ వివక్ష లేకుండా బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుతరావు, జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ తేజావత్ శారదారవీంద్రనాయక్, జిల్లా నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, పానుగోత్ రాంలాల్, గుగులోత్ వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్, అజ్మీరా రెడ్డి, చిర్రబోయిన ప్రభాకర్, నాతి కృష్ణ, డీ శ్వేతముఖేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో సర్పంచుల పాత్ర వెలకట్టలేనిది

తొర్రూరు: గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర వెల కట్టలేనిదని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులను సన్మానించారు. ఎంపీడీవో ఎస్ కుమార్, ఎంపీవో గౌస్, ఏవో కుమార్‌యాదవ్, సర్పంచులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : ఎంపీపీ

కురవి: కేసీఆర్ పాలనలో గ్రామాలు సమగ్రాభివృద్ధిని సాధించాయని కురవి ఎంపీపీ గుగులోత్ పద్మావతీరవినాయక్ అన్నారు. ఉమ్మడి కురవి మండలంలో ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డితో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. కేసీఆర్‌తోపాటు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ బజ్జూరి ఉమ, గుండ్రాతిమడుగు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో సరస్వతి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

హూన్యతండా సమగ్రాభివృద్ధికి కృషి

డోర్నకల్: హూన్యతండా గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేసినట్లు మాజీ సర్పంచ్ గుగులోత్ దేవీశంకర్ అన్నారు. శుక్రవారం జీపీ ఆవరణలో సర్పంచ్ దేవీశంకర్ దంపతులు, ఉపసర్పంచ్ రమేశ్, వార్డు సభ్యులను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు బానోత్ అర్జున్, భూక్యా శ్రీను, జీ శ్రీకాంత్, జీ రామారావు, బీ రవి, సీతారాం పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

చిన్నగూడూరు : ఉగ్గంపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు బీసుపూలమ్మ, సలీమా, వార్డు సభ్యులను ఆయా గ్రామాల్లో జీపీ సిబ్బంది, గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో ఎంపీటీసీలు భర్తాపురం ఉదయమ్మ కొమిరెల్లి, మమతాశ్రీను, నాయకులు, కార్యదర్శులు సోమన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతి

రూ.2,18,087 దుర్వినియోగం అయినట్లు సామాజిక తనిఖీలో వెల్లడి

నర్సింహులపేట, ఫిబ్రవరి 2 : మండలంలోని 22 గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై శుక్రవారం ఎంపీపీ టేకుల సుశీలాయాదగిరెడ్డి అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 22 గ్రామాల పరిధిలో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు రూ.7 కోట్ల పనులు జరుగగా, 13 గ్రామాల్లో రూ.2,18,087 అవినీతి జరిగినట్లు అడిషనల్ డీఆర్‌డీవో శాంతకుమారి వెల్లడించారు. హైదరాబాద్‌లో ఉంటున్న వారి పేర్లు, పనికి రాని వారి పేర్లను మస్టర్లలో రాసి డబ్బులు కాజేసినట్లు తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి యాకూబ్, అంబుడ్స్‌మెన్ అదాం, ఎంపీడీవో భారతి, సత్యనారాయణరెడ్డి, ఎంపీవో సోంలాల్, ఏపీవో భూపాల్‌రెడ్డి, ఎస్ఆర్‌సీ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నివేదికను పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ శాంతకుమారి

ఏకలవ్య పాఠశాల నిర్మాణం ఆపాలని రైతుల వేడుకోలు

ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్ చూపుతున్న రైతులు

మంత్రికి ఎమ్మెల్యే రాసిన లెటర్ చూపిన రైతులు

గూడూరు, ఫిబ్రవరి 2: మండలంలోని చంద్రుగూడెంలో నిర్మించనున్న ఏకలవ్య పాఠశాల పనులను శుక్రవారం గిరిజన రైతులు అడ్డుకున్నారు. ఏకలవ్య మోడల్ పాఠశాల నిర్మాణానికి గత ప్రభుత్వంలో అప్పటి కలెక్టర్ శశాంక, మంత్రి సత్యవతి, ఎంపీ, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. తాజాగా, శుక్రవారం నిర్మాణ పనులు చేపట్టేందుకు గ్లోబ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీఎం సల్మాన్ రాజు తన సిబ్బందితో కలిసి పాఠశాల నిర్మాణ స్థలానికి వచ్చారు. విషయం తెలుసుకున్న గిరిజన రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించిన లెటర్ ప్యాడ్‌పై నిర్మాణ పనులను ఆపాలని ఉన్న లెటర్‌ను చూపించారు. తాము 70 సంవత్సరాలుగా భూమిని సాగుచేసుకుంటున్నామని, పనులు ఆపాలని రైతులు వచ్చిన అధికారులను కోరారు. ఈ సందర్భంగా సంస్థ జీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పరంగా ప్రక్రియ పూర్తయిన తర్వాతనే తాము నిర్మాణానికి సన్నద్ధమయ్యామని, తమ సంస్థ చెప్పినట్లుగా తాము వ్యవహరిస్తామని, వచ్చే సోమవారం నుంచి నిర్మాణ పనులు చేపడుతామన్నారు. దీంతో రైతులు భూక్యా శ్రీను, రాములు, శ్రావణ్, శంకర్, లక్ష్మి, బానోత్ బాలు, వాల్య, లాలూ మాట్లాడుతూ.. పనులు ఆపాలని మరోసారి మంత్రి వద్దకు వెళ్లి విన్నవించుకుంటామని తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

డీఈవో రామారావు

కేసముద్రం, ఫిబ్రవరి 2: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని డీఈవో రామారావు సూచించారు. మండలంలోని ఉప్పరపల్లి, కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలల్లో శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు 'ది రైల్వే మెన్' సినిమా క్లిప్పింగ్‌లు చూపించి, అందులో బోపాల్ గ్యాస్ దుర్ఘటనలో నష్ట నివారణకు తెగువ చూపిన రైల్వే డ్రైవర్, స్టేషన్ మాస్టర్ల తెగువను కొనియాడారు. బోపాల్ దుర్ఘటన అంశం పదో తరగతి సాంఘిక శాస్త్రంలో పాఠ్యాంశంగా ఉందని విద్యార్థులకు డీఈవో సూచించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఈ పరీక్షలు తొలిమెట్టు అన్నారు. తల్లిదండ్రుల గొప్పదనాన్ని వివరిస్తూ, వారి ఆశయాలను నెరవేర్చి మీ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్‌మోహన్‌రెడ్డి, విజయ, సుశీల, సదయ్య, రవీందర్, కోటేశ్వర్లు, ఏకాంబ్రం ఉన్నారు.

ప్రకటనలు కాదు.. జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న విజయేందర్

తొర్రూరు, ఫిబ్రవరి 2: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్, ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్ డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. త్వరలో రెండు లక్షల ఉద్యోగాలంటూ రోజుకో మంత్రి పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం కాదని, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల ఉపేందర్, వెంకట్, ప్రవీణ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతో ప్రవీణ్‌కు సంబంధం లేదు'

బయ్యారం, ఫిబ్రవరి 2: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 11న పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ జరుగుతుండగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌తోపాటు మరి కొందరు గొడవకు దిగారన్నారు. దీంతో జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రరెడ్డి ప్రవీణ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు లిఖిత పూర్వక ఆదేశాల జారీ చేశారని, పార్టీకి ప్రవీణ్‌కు ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదని ముసలయ్య పేర్కొన్నారు.

బీసీలకు ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 2: సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలకు గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ స్థాయి వరకు సముచిత స్థానం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి సూచించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బీరప్పనగర్‌లో బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అధ్యక్షతన జరిగిన బీసీ ఉద్యమాల రూపకర్త స్వర్గీయ సాంబశివరావు రచించిన బీసీ మ్యానిఫెస్టో గ్రంథం 5వ ముద్రణ పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల ఉద్యమం చేపట్టిన పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. బీసీలు శాంతియుతంగా రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నరేశ్, రఘుపతి, వీరన్న ,ఆమని, సుశీలమ్మ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌తోనే ఉజ్వల భవిష్యత్

డోర్నకల్, ఫిబ్రవరి 2 : ఇంగ్లిష్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆంగ్ల ఉపాధ్యాయుడు కాసు మారెడ్డి అన్నారు. శుక్రవారం పెరుమాండ్ల సంకీస జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టెస్ట్ ఆఫ్ రీడింగ్ ఇంగ్లిష్ టెక్స్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇంగ్లిష్ ఎంతోగాను తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ్మూర్తి, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్, కరుణ శ్రీ, వెంకటప్పయ్య, నాగమణి, శంకరయ్య, లక్ష్మి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు, జనవరి 2 : అక్రమంగా నిల్వ చేసిన నల్లబెల్లం, పటికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం... తండాకు చెందిన గుగులోత్ శంకర్ ఇంట్లో నల్లబెల్లం నిల్వ ఉందనే పక్కా సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 30 బస్తాల్లో 15 క్వింటాళ్ల నల్లబెల్లం, రెండు బస్తాల్లో క్వింటాలు పటిక దొరకగా స్వాధీనం చేసుకున్నారు. గుగులోత్ శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బెల్ట్ షాపులను రద్దు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

నెల్లికుదురు, ఫిబ్రవరి 2 : రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ నెల్లికుదురు మండల అధ్యక్షుడు బాలు అధ్యక్షతన రత్తిరాంతండాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను వెంటనే మూసి వేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సైదుల్ పాషా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పద్మావతి, ఉదయ్, రవి, రాజు, గోవర్ధన్, ప్రవీణ్‌కుమార్, సమ్మిరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం

11నుంచి రాష్ట్ర మహాసభలు

కేసముద్రం: ఖమ్మం జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు చీకటి వెంకట్రామనర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంతరాలు లేని విద్య, ప్రజల హక్కు, ప్రజల బాధ్యత అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సదానందం, రాజు, నర్సింహారాజు, సదయ్య, సురేశ్, మోహన్‌కృష్ణ, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

చిన్న పిల్లలతో పనిచేయిస్తే కఠిన చర్యలు

ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

మహబూబాబాద్, ఫిబ్రవరి 2 : చిన్న పిల్లలతో పనిచేయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైలీ కార్యక్రమంలో భాగంగా 46 మంది చిన్న పి